# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 27 ఆగస్టు, 2025 | పేజీలు :08


## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి



2 లో

# దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

- త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ
- ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు




2 లో



## సంఘటిత శక్తితోనే అభివృద్ధి సాధ్యం

శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా

ఏకగ్రీవంగా ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** సంఘటిత శక్తితోనే అభివృద్ధి సాధ్య పడుతుందని జర్నలిస్టులు ఐక్యాంగా ఉంటూ సంఘ అభివృద్ధితో పాటు సమజాభివృద్ధికి తోడ్పాటు నందించాలని శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా అన్నారు. మంగళవారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదిలాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక మంగళవారం ప్రశాంతంగా సాగింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఉదయం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, కోశాధికారి పదవులకు నామినేషన్లను స్వీకరించగా.. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అన్నోజుల శ్రీనివాస్, ఆవునూరి దత్తాత్రి, ఉపాధ్యక్షులుగా కిరణ్, కోశాధికారిగా అవునూరి శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఏ నవీన్‌కుమార్, సహాయ ఎన్నికల అధికారిగా సంజయ్ వ్యవహరించారు. ఈ మేరకు శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ మీడియా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తుందని అన్నారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం పాటు పడాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నూతన అధ్యక్షులు అన్నోజుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో క్లబ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాల కేటాయింపుకు కృషి చేస్తామని తెలిపారు.

## మట్టి గణపతి ప్రతిమలను పూజిద్దాం



3 లో

# ప్రతిరోజు తాగునీటి సరఫరా చేయాలి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుత పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణంలో డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని, థర్డ్ వైర్ సమస్య విద్యుత్ శాఖ తో సమన్వయం చేసుకుంటూ నివారించాలని అన్నారు.ప్రతి రోజు 100% ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని, రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలలో, మెయిన్ రోడ్డు, బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల సమీపంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఏ.ఈ.సతీష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏ ర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నే తన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చే స్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచి త ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేసామన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మి కుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో ప్రజలు, బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఏవిదంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ , బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్‌పి తనిఖీ



**ప్రజాపక్షం/జగిత్యాల:** వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ జగిత్యాల రూరల్ సర్కిల్‌కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్‌ను పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన ర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, ప్రాపర్టీ రిజిష్టర్, పిటిషన్ రిజిష్టర్‌లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు అండర్ ఇన్వేష్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సీడీ ఫైల్స్‌ను ఫెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగ్వాలిటీ ఇన్వెష్టిగేషన్ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తు ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పడికప్పుడు గమనించాలన్నారు. సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, డీసీఆర్‌బి ఇన్స్ఫెక్టార్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్‌ఐలు సుధాకర్, సుధీర్‌రావు, గీత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## బీమ చెక్కు అందజేత

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పోడేటి సుదర్శన్ ఇటీవలే గుండెపోటుతో మరణించాడు. మృతుడు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పొదుపు ఖాతా కలిగి ఉండగా ప్రధాన మంత్రి జన ధన యోజన పథకం కింద రెండు లక్షల రూపాయల భీమా పరిహారాన్ని బ్యాంక్ మేనేజర్ గోపి కృష్ణ నామిని పోడేటి అనూషకు బ్యాంకులో భీమా చెక్కును మంగళవారం అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 9మంది మరణించగా వారి కుటుంబ సభ్యులైన నామినీలకు ప్రధాన మంత్రి జనయోజన భీమా పథకం కింద ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేశామని బ్యాంక్ మేనేజర్ గోపికృష్ణ తెలిపారు. ఐకెపి ఏపిఎం శంకర్, సిసి సురేఖ, వివోఏలు మహదేవ్, త్రివేణి, మాదవి, మహిళా సంఘ సభ్యులు బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న వందలాది మంది విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి చెన్నమనేని వికాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాపరామకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పేదరిక పరిస్థితులు నాకు బాగా తెలుసు. నేనూ ఒక పేద కుటుంబం నుంచి వచ్చినవాడినే. నా బాల్యంలో తిండి కూడా దొరకకుండా ఇబ్బందులు పడ్డాను,అని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.పేద విద్యార్థులు స్కూల్‌కు వెళ్లడానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం, అని వివరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

# మట్టిగణపతులనే పూజిద్దాం..



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని సిఐ లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో ఎస్సై క్రాంతికుమార్‌తో కలిసి గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో సిఐ దిశానిర్దేశం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మండపాల వద్ద, నిమర్జనం సమయంలో డిజెలకు అనుమతి లేదన్నారు. గణేష్ మండపాల వద్ద రోజు రాత్రి సమయంలో పడుకొనే వారి సమాచారం ఇవ్వాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని, ప్రతి గ్రామంలో నిర్వాహకులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి పూర్తి సమాచారాన్ని గ్రూప్‌లో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో ఏ చిన్న సంఘటన జరిగినా గుర్తించే వీలుంటుందన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**మల్లాపూర్ :** పర్యావరణానికి మేలు కలిగించే మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులతో అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వలన పర్యావరణానికి హానీ కలుగుతుందని మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించడమే శ్రేష్టమని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి వందమందికి మట్టి గణపతులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూమేష్, ఉపాధ్యాయులు వెంకటేష్, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**ఎల్లారెడ్డిపేట :**వినయక చవితి రోజున మట్టితో చేసిన గణపతులనే భక్తులు పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. మంగళవారం గొల్లపల్లిలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద యాజమాన్యం 110 గణపతులను పంపిణి సీఐ చేతుల మీదుగా అందించారు.ఎల్లారెడ్డిపేటలో లయన్స్‌క్లబ్ వారు 108 మట్టి గణపతులను పంపిణీ చేశారు. మరికొన్ని విగ్రహప్రతిమలు రసాయనాలు,రంగులతో అద్దుతారని వాటివలన పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం అద్యక్షులు ,లయన్స్ క్లబ్ బృందం,ఇతరాత్ర సిబ్బంది,ఉన్నారు.

**కరీంనగర్‌సిటీ:**కరీంనగర్‌లోని పారమిత విద్యాసంస్థలలో విధ్యార్థులందరూ ఘనంగా వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు. విధ్యార్థులు మట్టి గణపతిని ఆట పాటలతో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్టించి పూజలు చేసి మంచి విద్యాబుద్దులు ప్రసాదించమని వేడుకున్నారు.పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రమణ, వియుయం ప్రసాద్, హన్మంతరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ,సమన్వయకర్తలు,ఉపాధ్యాయులు,విధ్యార్థులున్నారు.

**కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కల్లూర్ రోడ్ దాదాపు 150 మట్టి గణపతి ప్రతిమలు విద్యార్థినీలు తయారు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ మరియు రంగులతో పర్యావరణానికి ముప్పు ఉంటుందని పిల్లలకు అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులచే కోరుట్ల పట్టణ వీధుల గుండా మట్టి విగ్రహాల ప్రచార ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఎకో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పాఠశా లప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమోహన్‌రావు, చావ్లా లక్ష్మీ నారాయణ, నాగరాజు, గంగా మోహన్, వేణు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మట్టి గణపతి ప్రతిమలను పూజిద్దాం

### చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం




**ప్రజాపక్షం/చొప్పదండి:**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందుకు ప్రతి ఇంట్లో మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కోరారు. మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గన్ను రాజు ఆద్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని గ్రామస్తులక మట్టి గణపతిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలన్నారు. రాబోవు కాలంలో నియోజకవర్గంలో అన్ని చోట్ల వినాయక చవితికి మట్టి విగ్రహాలు ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి గౌడ్, మునిగాల చందు, మునిగాల సుధాకర్, గుర్రం రమేష్, రంగన్న, గుంటి స్వరూప, అఖిల్, నాయకులు పాల్గొన్నారు.

## గత పదేళ్లుగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు

### పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగ రావు



**ప్రజాపక్షం / మల్లాపూర్:** గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏం లేదని, అసలు గ్రామాలు అభివృద్ధికే నోచుకోలేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వేంపల్లి, వెంకట్రావుపేట, రేగుంట, సాతారం, గుండంపల్లి, చిట్టాపూర్, ముత్యంపేట గ్రామాలలో మంగళవారం పర్యటించి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి నర్సింగరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉండగా నిరుపేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడ్పుల పుష్పలత నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గాజుల రాజారెడ్డి, నాయకులు రవీందర్, కృష్ణారెడ్డి, భూపెల్లి దేవయ్య, లక్ష్మారెడ్డి, నాసం తిరుపతి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు దిశగా పని చేయాలి

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్ మంగళవారం ముస్తాబాద్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నర్సింహ రెడ్డి, సర్వర్ పాషా, రాచమడుగు సంతోష్ రావు, చెవుల మల్లేశం, గూడూరు భరత్, నల్ల నర్సయ్య, అన్వర్, కేటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, ఎండి. నవాజ్, కంచం నర్సింహులు, ముక్క మల్లయ్య, జహంగీర్, కోడె శ్రీనివాస్, శేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ధర్నా

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రోజులు గడుస్తున్న రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు.సరిపడినంత స్టాకు రాక రైతులు ఏదో ఒక చోట నిరసన చేస్తున్న ఘటన లు చూస్తూనే ఉన్నాము .రైతులకు యూరియా కొరతను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు రోడ్డుపై రైతు ధర్నా చేపట్టారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ పాలనలో గతంలో ఎన్నడు లేని విధంగా రైతులకు యూరియా కొరత ఏర్పడిందని ఆరోపించారు.రాష్ట్రంలో గత నెల రోజులుగా యూరియా కొరతతో రైతులు రేయనక పగలనక యా కోసం సొసైటీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరతను తీర్చలేక పోతున్నాయన్నారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ , మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య , మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం , బోయపోతు గంగాధర్ ,నేరెళ్ల గంగారెడ్డి ,అలిశెట్టి రవీందర్ ,కనుకుట్ల లింగారెడ్డి ,బలభక్తుల కిషన్ ,చెవుల రవీందర్ ,ఆవారి చందు ,నల్ల శ్యామ్ ,అశోక్ రావు ,బొల్లం రమేష్,కచ్చుకొమురయ్యరైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు వాలీబాల్ కిట్ అందజేత



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన యువకులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్న సందర్భంగా వాలీబాల్ క్రీడలకు సంబంధించిన టీ షర్ట్ , వాలీబాల్ , నెట్ ని మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ సహకారంతో యువకులకు పంపిణీ చేసే వాలీబాల్ కిట్ ను మంగళవారం స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి చేతుల మీదుగా యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస అవ్వకుండా చెడు మార్గంలో పయనించకుండా మానసికకో ల్లాసానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు .గ్రామంలోని యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండి బుజ్జన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య, పాక్స్ డైరెక్టర్ సికినికాంతం నాగయ్య, నక్క కొమురయ్య,చొప్పదండి చంద్రయ్య ,ఎస్.కె ఫక్రుద్దీన్, గడ్డి కొమరయ్య , అల్లాడి వేణు ,ఏదుల గంగయ్య, గుండి శేఖర్, తాంద్ర స్వామి,నక్క సతీష్,తోట్ల సురేష్, భూసా రపు వెంకటేష్ ,ముద్దం సాయికుమార్, ఎండి.నిజాముద్దీన్ గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్1 పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

### టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** 2004లో ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానం అమలైన సెప్టెంబరు ఒకటి పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర టీ చర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ అన్నారు. మంగళవారం టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మా ట్లాడారు.కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో యుపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్నీఖండిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 1 పెఫెన్స్ విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదు ట ఉదయం నిరసన ప్రదర్శనలు సాయంత్రం మూడు గంటలకు హైదరాబాద్ తెలుగు లలిత కళాతోరణం వద్ద జరుగు పాత పెన్షన్ పోరాట సభను విజయవంతం చే యాలని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరవ్వాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శంకిసాల ప్రభాకర్ రావు,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణ, రాష్ట్ర భా ద్యులు పోతుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫెస్టిలో గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థికి మొదటి బహుమతి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు యూత్ ఫెస్ట్ నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డిగ్రీ కళాశాల స్థాయి విద్యార్థులకు మారథాన్2025, 5కె రన్ పోటీ నిర్వహించడం జరిగింది ఇట్టి పోటీలో 30 మంది పాల్గొనగా గాయత్రి డిగ్రీ కళాశాల నుండి మొదటి విజేత1. గజ్జల అనిల్ రెండవ విజేత 2. తోటపల్లి భాస్కర్ లు నిలిచారు. ఇట్టి కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె రవీందర్, ఎన్ఎస్ఎస్ పిఒ, ఎంఎ సమద్, ఐసీటీసీ కౌన్సిలర్ జి.శంకర్, మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 30న అడవి శ్రీరాంపూర్ గ్రామ వాసికి డాక్టరేట్ ప్రదానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిరాంపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జావిద్ పాషా కు ఈనెల 30వ తేదీనజావిద్ పాషా చేస్తున్న సామాజిక సేవలను డాక్టరేట్ ప్రధానం చేయనున్నారు. జావిద్ పాషా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఏషియన్ వేదిక్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర డాక్టర్ ఫిరోజ్ థామస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు,ఫిలిం యాక్టర్ డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్ ఫిలిం ప్రొడ్యూసర్,యాక్టర్ వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్, గూడూరి చెన్నారెడ్డి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా నేషనల్ అడ్వైజర్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి,స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల మంజుల, ముఖ్య అతిధుల చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ నాంపల్లి లో ఆగస్టు 30 వ తేదీన డాక్టర్ జావిద్ కు గౌరవ డాక్టరేట్ ను అందించనున్నారు.

## ఘనంగా పారమతి లిటిల్ జీనియస్ పాఠశాల ఫౌండేషన్ వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్‌లోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పారమిత పాఠశాలల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రారంభించారు. పారమిత విద్యాసంస్థల్లో భాగంగా కిండర్ గార్డెన్ విభాగంలో పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలనే ఆలోచనతో కిండర్ గార్డెన్ విభాగానికి 15 సంవత్సరాల క్రితం పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల అని నామకరణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన ప్రసాద రావు, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, టియస్‌వి రమణ, ప్రధానోపాధ్యాయులు కవిత, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండు కార్లు ఢీ

### ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు జాతీయ రహదారి లో మంగళవారం ఉదయం రెండు కార్లు ఢీ కొనడం తో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణానికి చెందిన అడువాల లక్ష్మ ణ్(48) అతని డ్రైవర్ తో కలిసి వారి స్వంత కారులో జగిత్యాల నుండి హైదరాబాద్ వెళ్తుండగా వారి కారు కొండగట్టు కు చేరుకునే సరికి వారికి ఎదురుగా కరీంనగర్ వైపు నుండి అతి వేగంగా వచ్చిన బాలేనో కారు ఎదురుగా వస్తున్న లక్ష్మ ణ్ కారుని బలంగా ఢీ కొనడం తో అందులో ప్రయాణిస్తున్న లక్ష్మ ణ్,అతని డ్రైవర్ కి తీవ్ర గాయాలవడం తో వారిని వెంటనే కరీంనగర్ హాస్పిటల్ కి తరలించి నట్లు ఎస్సై వివరించారు.ఢీ కొట్టిన కారు లోని దంపతులకు స్వల్ప గాయాలయ్యాయని, లక్ష్మ ణ్ బావమర్ధి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వృద్ధుల, వికలాంగుల, బీడి కార్మికుల మహాగర్జన సన్నాహక సదస్సు

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల ఇంచార్జీ దయ్యాల హనుమంతు, బిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులతో సమావేశం నిర్వహించి వద్దుల వికలాంగుల వితంతువుల చేయూత పింఛన్ దారుల, బీడికార్మికుల సన్నాహక సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిదాస్, కనుక మహేష్, నాగరాజు, మల్లేష్, నర్సయ్య, శేఖర్, దేవయ్య, నరేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తిలో వెనుకబడిన వారు వేగం పెంచాలి

చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు.ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యు లు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేసిన పోలీసులు





**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జులై 23న అల్లాడి విజయ్ అనే వ్యక్తి తన శాం సంగ్ ఫోన్‌ను, ఆగస్టు 5న వై మల్లారెడ్డి అనే వ్యక్తి తన మోటోరోలా ఫోన్‌ను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకుని కరీంనగర్ రూరల్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఈ రెండు ఫోన్లు హైదరాబాద్, మహబూబ్‌నగర్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు రికవరీ చేసి మంగళవారం రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి ఫోన్లను సంబంధిత యజమానులైన వి జయ్, మల్లారెడ్డి అప్పగించారు. ఈ ఫోన్లను రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ సమకూర్చిన ఉచిత సైకిళ్లను మంగళ వారంముత్యంపేట కార్యదర్శి ఎం స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్యలతో కలసి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బింగి వేణు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ ,విద్యార్థినీ,విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. సామ మైపాల్ రెడ్డి, బొట్ల ప్రసాద్, కిల్లేటి రమేష్, పన్నాటి మల్లేశం, పొనుగంటి గౌతం,కట్కం లత, పొనుగంటి రమేష్,సంత శ్రీకాంత్, గుర్రం శ్రీధర్ గౌడ్,పొనుగంటి రాఘవేంద్ర, విద్యార్థులు,తల్లిదండ్రులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం–1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్, ఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే రాజగోపాల్, డెమో వెంకటేశ్వర్లు, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సత్కారం...

**ప్రజాపక్షం/కోరుట్ల:** పద్మశాలి వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయం చైర్మన్ జిల్లా ధనుంజయ్ ని డైరెక్టర్లు అందె రాజేంద్రప్రసాద్, ఆడెపు నరేష్, కటుకం రవికుమార్, అందె సురేష్, రుద్ర సురేష్‌కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాజెంగి లక్ష్మీ పతి, ఉపాధ్యక్షులు సిరిపురం గంగాధర్, అందె వెంకటరాజం, కోశాధికారి అల్లె లక్ష్మీ నారాయణ, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు రాదం అశోక్, మాజీ సహాయ కార్యదర్శి కటుకం నారాయణ, గజం ఆనంద్, గూడురి చంద్రకాంత్, పద్మశాలి జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కార్యవర్గ సభ్యులు పడాలగణేష్, యువత ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్‌కుమార్, సహాయ కార్యదర్శి రాదం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు కస్తూరి కళాధర్, గాజెంగి మనీష్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్, డాక్టర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి విగ్రహాలను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకునే ఆహారంతో మనిషిలోకి విషరసాయనాలు చేరుతున్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందన్నారు. మట్టితో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు. మట్టి గణపతులను వినియోగించే విధంగా ప్రజలు , ఆర్పీలు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్‌లు భాస్కర్, వాణి, ఈఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలతో పారిశుద్ధ్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు యూరియా తిప్పలు

మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** తెలంగాణలో యూరియా కర్మాగారం ఉన్న తెలంగాణ రైతులకు యూరియా తిప్పలు తప్పట్లేవని, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు మాటలతో రైతులను మోసం చేస్తున్నారని, బిఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో యూరియా కొరత రానీయకుండా రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, ప్రభుత్వ అసమర్థత నిరసనగా మంగళవారం రోజున పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ,రైతులు రామగుండం పట్టణం అయోధ్య నగర్‌లో గల ప్రాథమిక సహకార సంఘం బ్రాంచి కార్యాలయం ముందు రాష్ట్ర సర్కారు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపినట్టు రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత మాజీ సీ ఎం కేసీఆర్ పాలనలో రైతులు ఏనాడు కూడా యూ రియా కోసం రోడ్డు పైకి సహకార సంఘాల కార్యాలయాల ముందు లైన్లు కట్టలేదని,ఇతర రాష్ట్రాల నుంచి ముందు చూపుగా యూరియా తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచిన రైతు బిడ్డ కెసిఆర్ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు రైతులకు అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఎలాంటి లోటు రానివ్వమని చెప్పిన కాంగ్రెస్ సర్కారు సీఎం రేవంత్ రెడ్డి రైతులు యూరియా కోసం రోజుల తరబడి ఇబ్బంది పడుతూ ఉంటే చోద్యం చూస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మహా గర్జనను విజయవంతం చేయండి

**ప్రజా పక్షం/మల్యాల :** దివ్యాంగుల సమస్యలపై సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించే మహా గర్జనను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా ఎమ్మార్పీస్ అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ పిలుపునిచ్చారు.మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం లంబాడీ పెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సభకు హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు 4000 నుండి 6000 వరకు వృద్ధులకు, బీడీ పెన్షన్, గీత,నేత, కార్మికులకు 2000 నుండి 4000 రక్త హీనత, కలిగిన వారికీ 15000 వరకు పెంచుతామనీ,నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పెన్షన్లు పెంచకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ కో కన్వీనర్ ముప్పారపు అశోక్, కో కన్వీనర్ కొత్తూరి చంద్రయ్య, చిర్ర రాజమల్లయ్య, కట్టూరి రాజమల్లయ్య, కట్టూరి నచ్చయ్య,పొన్నం హన్మండ్లు, పందిరి గంగవ్వ, కొండూరి లక్ష్మి నర్సు, జంబార్తి భీమక్క, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సిఎం సహాయనిధి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని 44వ వార్డు కాంగ్రెస్ నాయకులు కాలేరు నాగేంద్ర అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని 44 వార్డుకు చెందిన బానుక అప్పర్లకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.50 వేల చెక్కును మాజీ మంత్రి టీ.జీవన్‌రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులికి అందించారు.

చెక్కు మంజూర్‌కు కృషి చేసిన మాజీ మంత్రి టీ.జీవన్‌రెడ్డికి లబ్ధిదారులికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## కార్యకర్తకు పరామర్శ...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బెస్త రాజశేఖర్ తల్లి ఇటీవల మరణించగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి మంగళవారం పరామర్శించారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. వారి వెంట సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం తో పాటు బిఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

# ఆడ పిల్లలకు చదువే ఆయుధం

**అసమానతలు పోవాలని పోరాటం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వెట్టిచాకిరి తొలగించాలని సమాజంలోని పేద బిడ్డలు ముందుకు పోవాలని అన్ని అసమానతలు పోవాలనీ పోరాటం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే అని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఎదురుగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన రూపుమాపి ఆడ పిల్లలకు చదువే ఆయుధం అని అనేక పాఠశాలలు నెలకొల్పి విద్యను అందించిన మహనీయులనీ కొనియాడారు.ఆదర్శ దంపతుల విగ్రహాలు గ్రంథాలయం ముందు ఎర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. విద్య లేని వాడు వింత పశువు అని,అట్టడుగు వర్గాలకు విద్య అందాలనే ఆదర్శ దంపతుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. విగ్రహం పెట్టితే బాధ్యత నెరవేరదనీ ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మూడు గంటల్లోనే ఆనాటి ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతి రావు పూలే పేరు పెట్టడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. చూస్తుందన్నారు. వీరి స్ఫూర్తితోనే రాహుల్ గాంధీ 42 శాతం బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వారి అడుగు జడల్లో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము, సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ప్రకాష్, పరుష హనుమాన్లు,గడ్డం నర్సయ్య, గొప్ప దేవయ్య బీసీ,ఎస్సీ, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు మాస్టర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** ప్రభుత్వ ఆదేశాల మేరకు పోస్టల్ ద్వారా చేయూత పెన్షన్ల పంపిణీ చేయుటకు ఫేసియల్ రికగ్నైజేషన్ సాఫ్ట్‌వేర్ ద్వా రా రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ ఆప్ తీసుకురావడం జరిగింది. ఈ క్రమంలో జిల్లాలోని 8 మండలాల కు సంబంధించిన 44 గ్రామ పంచాయతీలలో పో స్టల్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ జరుపుటకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా వారి కార్యాలయంలో 33 మంది బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు సామ్‌సంగ్ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. డిఆర్‌డివో, ఏపివో,వీణవంక ఎంపిడివో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా కలెక్టర్ పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన రేచపల్లి విద్యార్థులు

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్ ఎస్‌జిఎఫ్ అండర్ 15 విభాగంలో మంచి ప్రతిభ కనబరచడం వలన, ముగ్గురు విద్యార్థులు బి. నిఖిల్, యూ. విగ్నేష్, పి. కార్తీక్‌లు రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోగ మధుసూధన్, పిడీ మొగిలి రాము, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువత, విద్యార్థులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## ముంపు గ్రామాలపై మాట్లాడే నైతిక హక్కు రవిశంకర్‌కు లేదు



**ప్రజాపక్షం/గంగాధర:**ముంపు గ్రామాల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు లేదని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ బిసి సెల్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ మాట్లాడుతూ రవిశంకర్ ఎమ్మెల్యేగా ఐదేళ్లు పనిచేసి ముంపు గ్రామాల సమస్యలను గాలికొదిలేశాడన్నారు. నిర్వాసితులకు ఒక్క రూపాయి పరిహారం ఇప్పించని ఆయన ప్రస్తుతం అధికార పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ఆ సమయంలో పోలీసులు నిరసనలు అణచివేసి నిర్వాసితులను ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో రూ.234 కోట్ల 50 లక్షల నిధులను మం జూరు చేయించిందన్నారు. ఆ ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకే దక్కిందన్నారు. కరీంనగర్ జిల్లా బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మా జీ ఎమ్మెల్యే రవిశంకర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాలకు సాగునీటిని విడుదల చేయించిన ఘనత సత్యందేనన్నారు. రవిశంకర్ ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. స్థానికతపై మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బోయినిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్‌రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, సత్తు కనుకయ్య, సాగి అజయ్‌రావు, వేముల అంజి, మ్యాక వినోద్, ముద్దం నగేష్, దూలం వీరేశం, పెంచాల చందు, దోమకొండ మధు, నాగుల వంశీ, కుమార్ తదితరులున్నారు.

## పార్టీ కార్యాలయం ముందే దిష్టిబొమ్మదహనంపై కాంగ్రెస్ సీరియస్




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందే పీసీసీ అధ్యక్షుడిది బీజేపి శ్రేణులు దిష్టిబొమ్మ దహనం చేయడం పై కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య మండిపడ్డారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీజేపి దుందుడుకు చర్యలకు పాల్పడుతుందని పోలీసుస్టేషన్‌లో పిర్యాదు అయ్యారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నోపోరాటాలు చేసిన చరిత్ర ఉందని మరోసారి అలా చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో సద్దిలక్ష్మారెడ్డి, రాంరెడ్డి, షేక్‌గౌస్, చెన్ని బాబు, బుచ్చాగౌడ్, వంగగిరిధర్‌రెడ్డి, బండారిబాల్‌రెడ్డి, గోపాల్, నరేందర్, రాజ్‌కుమార్, పోచయ్య ఉన్నారు.

## క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ద్వారా నింధితులు శిక్షల నుంచి తప్పించుకోలేరు

**జగిత్యాల జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్**



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం నాడు సందర్శించి జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. సర్కిల్ పరిదిలో నమోదు అవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్ లో ఉన్న సిడి ఫైళ్లను,పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్‌ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్‌ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతి లో ఉంచాలని, 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సైల ద్వారా చర్యలు తీసుకోవాలని సిఐ సుధాకర్ కి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఆఫీస్ ఆవరణలో జగిత్యాల ఎస్పీ మొక్కను ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ ఎస్సైలు సధాకర్, సుధీర్ రావు, గీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**ప్రజాపక్షం/కొత్తపల్లి:**అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ ఎస్సై నిరంజన్‌రెడ్డి వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆరెపల్లి మల్లేష్, దర్శనాల రమేష్‌లు ట్రాక్టర్ యజమాని ఆదేశాల మేరకు ట్రాక్టర్‌లో అక్రమంగా దొంగతనంగా ఇసుకను గొల్లపల్లి శివారులోని వాగు నుంచి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్‌లోని భగత్‌నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆద్వర్యంలో మంగళవారం సంఘం అధ్యక్షుడు కొల్లూరి హరిప్రసాద్ కాలనీవాసులకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయాలని కోరారు. మండపాలలోనూ సనాతన ధర్మాన్ని చాటి చెప్పే విధంగా పాటలు, నృత్యాలు ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, సంఘం నాయకులు, తదితరులున్నారు.

**స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో**



**కరీంనగర్ టౌన్:**వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితంగా మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆద్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా సంస్థ మేనేజర్ కుమార్ గోపు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూనే పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలన్నారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాలు జలవనరులకు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజంలో పర్యావరణ చైతన్యం పెంపొందించడం తమ సంస్థ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ప్రతినిధులు, స్థానికులు, యువత పాల్గొన్నారు.



**గంగాధర:**గంగాధర మండలంలోని గ్రామాలలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత బందోబస్తు కోసం గణేష్ ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి అని ఎస్‌ఐ వంశీకృష్ణ తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీసు శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపాలకు సంబంధించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించిందని పేర్కొన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు గణేష్ ఉత్సవ నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు, ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని, అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ లో అప్లై చేసుకోవాలన్నారు. అందుకొరకు http:// police portal. tspolice.gov.in/index.htm అనే సైటులో వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలున్నా నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## గణేష్ మంటపాల అలంకరణ



**ప్రజాపక్షం / నందిపేట్** : నందిపేట్ మండలంలో పలు గ్రామాలలో బుధవారం కొలువు తీరనున్న గణేష్ విగ్రహాల కోసం మండపాల ఏర్పాటు అలంకరణ ముమ్మరంగా సాగుతున్నాయి. పలు యువజన సంఘాల వారు కట్టిలతో మండపాలు నిర్మించడం మొరం టార్పాలిన్లతో ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయడం జరుగుతుంది. గ్రామాలలో పలువురు చందాలు వేసి విగ్రహాలు కొనడం, కొందరు మొక్కులు తీర్చుకునేందుకు విగ్రహాలను కొని ఇవ్వడం చేస్తుంటే, ప్రభుత్వం ఉచితంగా కరెంటు సరఫరాతో మండపాల వారు సంతోషంగా ఉన్నారు. గ్రామాలలోచెత్తా చెదారం శుభ్రం చేయడం, విద్యుత్ అధికారుల సూచనలు పాటిస్తున్నారు.

## నందిపేట్‌లో ఉచితంగా మట్టి గణపతులు పంపిణీ



**ప్రజాపక్షం / నందిపేట్** : నందిపేట్ మండల కేంద్రంలో మంగళవారం ఉచితంగా మట్టి గపతులను పలు స్వచ్ఛంద సంస్తలు పంపిణీ చేశారు. బుధవారం గణేష్ చతుర్దశి వల్ల అందరు పండుగ చేసుకుంటున్నారు. అందుకే చాలా మంది గణేష్ విగ్రహలను కొని తెచ్చుకుంటున్నారు. అందుకే పర్యావరణం కాపాడేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఉచితంగా విగ్రహాలను ప్రజలకు పంచారు.

## మట్టి గణపతులను పూజిద్దాం

**ప్రజాపక్షం/నిజామాబాద్:** జియుపిఎస్ బాయ్స్ పూలాంగ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మట్టితో వినాయకులను తయారుచేశారని బయోసైన్స్ ఉపాధ్యాయులు నాగరాజు తెలిపారు. పర్యావరణహితం కోసం జిల్లా ప్రజలు మట్టి గణపతులు పూజించాలని సూచించారు. అనంతరం ఈకో క్లబ్ విద్యార్థులు మట్టితో సీడ్ బాల్స్‌ను కూడా తయారుచేశారు. సీడ్ బాల్స్ ను అడవి ప్రాంతంలో వేయటంతో మొక్కలు పెరిగి వాతావరణం సమతూల్యమవుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ

**ప్రజాపక్షం/నిజామాబాద్** : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో గడుగు గంగాధర్, వికాస్ మహాతో, రాజేంద్రకుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# గ్రామంలోని స్థానికులతో ప్రాణాహని ఉంది

### మీడియా సమావేశంలో మహిళ ఆవేదన



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రహరీ గోడ విషయంలో స్థానికుల నుండి తనకు ప్రాణహానీ ఉందని ఒంటరి మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని డోంకేశ్వర్ మండలంలోని జిజి నడ్కుడ గ్రామానికి చెందిన మాడవేడి గోదావరి తన ఆవేదనను వెలిబుచ్చారు. గ్రామంలోని తన స్వంత ఇంటికి సంబంధించి గ్రామపంచాయతీ అనుమతి ప్రకారం ప్రహరీ గోడను నిర్మాణం చేపట్టామన్నారు. చుట్టుపక్కల వారు ఈ గోడను నిర్మించుకోకుండా తమ చుట్టుపక్కల ఉండే కొమరం వెంకటి అతని భార్య నాగమణి, కొమురం లక్ష్మి , మగ్గిడి అలియాస్ బుర్క రవి, జవ్వాజి రాజేశ్వర్‌గౌడ్, జవ్వాజి శేఖర్‌గౌడ్, బొంగోని రాజాగౌడ్, మగ్గిడి గంగుబాయిలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వీరిపై చట్టరీత్యా పోలసులు చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు. ఇటీవల కాలంలో తన ఇంటి వద్దకు వచ్చి వారు గొడవలు చేస్తున్నారని, దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని తనను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. దీనిపై నందిపేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మామూలు కేసుగా నమోదైన తనను వేధించడం మానడం లేదని వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి నుంచి తనకు ఎప్పటికైనా ప్రాణహానీ ఉందని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు సీపీకి ఫిర్యాదు చేయటం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లా అధికారులు నాకు న్యాయం చేసి నా ప్రాణాలు కాపాడాలని కోరారు.

# కస్బా ఉన్నత పాఠశాలలో మట్టి గణపతుల తయారీ

### పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల అడుగులు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో నిర్మల్ లోని కస్బా ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. వినాయక చవితిని పురస్కరించుకుని,విద్యార్థులు స్వయంగా మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి,వాటిని రంగు రంగుల అలంకరణలతో తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో పర్యావరణ స్పృహను పెంపొందించేందుకు ఎంతగానో తోడ్పడింది.పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పిఒపి) విగ్రహాల వల్ల పర్యావరణానికి జరిగే హానిని నివారించాలనే సందేశాన్ని ఈ మట్టి విగ్రహాల ద్వారా చాటిచెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ముధుసూదన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందు ఉండాలని పిలుపునిచ్చారు.మట్టి గణపతులను పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడినవరమవుతామని,ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం కేవలం విగ్రహాల తయారీ,మాత్రమే కాకుండా,విద్యార్థులలో సృజనాత్మకతను,బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని,పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



**వశిష్ట హై స్కూల్‌లో....**

పర్యావరణ పరిరక్షణ,విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్మల్ పట్టణంలోని ఆదర్శ్ నగర్ లోని వశిష్ట హైస్కూల్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.వినాయక చవితిని పురస్కరించుకుని,విద్యార్థులు తమ చేతులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పిఒపి),రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.దీనివల్ల నదులు,చెరువులు కలుషితమై భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తుతాయని ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ కాలుష్యాన్ని నివారించడానికి మట్టి విగ్రహాలను వాడడం ఎంత అవసరమో ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కూడా పాల్గొని విద్యార్థులకు తోడుగా నిలిచారు.ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ఒక చక్కటి సందేశాన్ని ఇచ్చింది.



## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

**ప్రజాపక్షం/మామడ :** మామడ మండల కేంద్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని తాసిల్దార్ శ్రీనివాస్ రావు కు వినతి పత్రం అందజేశారు.వరద వల్ల దెబ్బతిన్న మండలాల్లోనీ రైతుల పొలాలు,పత్తి పంట మొదటి కాపు మొత్తం దెబ్బతిన్నదని,పత్తి మొగ్గ,కాయ మసకబారి కింద పడిపోయిందనీ,మొక్కజొన్న రైతులు బాగా నష్టపోయారనీ తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని విమర్శించారు.

## పశువుల యజమానులకు నోటీసులు అందజేత

**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్లపై పశువులను వదలకుండా యజమానులకు మంళవారం నోటీసులు జారీ చేశారు. రోడ్డుపై పశువులు తిరగడం వలన ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశముందని అధికారులు తెలిపారు.

## అన్నా భావు సాఠే విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే..

**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని అంబకంటి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన అన్నా భావు సాఠే విగ్రహావిష్కరణ వేడుకలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రమారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విగ్రహ ధాత..తన తండ్రి పిప్పెర బాపు రావు గారి జ్ఞాపకార్థం అన్నబహు సాటే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కుమారుడు పిప్పెర వెంగళరావుని గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణకు హాజరైన ఎమ్మెల్యే చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించి,పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అంతకుముందు ఎమ్మెల్యేను గ్రామ పొలిమేరల నుండి డప్పు వాయిద్యాలతో,మంగళహారతులతో స్వాగతం పలికారు.గ్రామంలో పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లోక్ షాహీర్ అన్న బాహు సాఠే జీవిత చరిత్ర ను ప్రసంగంలో ప్రజలకు వివరించారు. గొప్ప సామాజిక వెత్త అని కొని యాడారు.గొప్ప మహానుభావులు పుట్టిన దేశమని అందుకే మనమందరం సుఖశాంతులతో జీవించగలుగుతున్నామని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు,కార్యకర్తలు,దళిత నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జీజీ కళాశాలలో పత్ర ప్రాముఖ్యత ప్రదర్శన



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విద్యార్థులకు శాస్త్ర విషయాల పట్ల లోతైన అవగాహన పెరుగుటకు దోహదం చేస్తాయని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గిరిరాజ్‌ప్రభుత్వ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'ప్రకృతిలోని వివిధ వృక్ష జాతులకు చెందిన పత్రాల ప్రదర్శన' వాటి ప్రాముఖ్యపై ప్రదర్శన నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర విషయాల పట్ల లోతైన అవగాహన పెరుగుటకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఉమాకిరణ్, రంగరత్నం, స్వామి, రాజేష్, వినయ్‌కుమార్, నహేదబేగం, చంద్రశేఖర్, గంగాధర్, నరేష్‌కుమార్, గోపాల్, డాక్టర్ పూర్ణచంద్రరావు, డాక్టర్ రామస్వామి, ఉదయభాస్కర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో నేడు మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండల కేంద్రంలో స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని ఆ సంఘం అధ్యక్షుడు పి. రాజలింగం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద నేటి ఉదయం ఎనిమిది గంటలకు సుమారు 350 మట్టి వినాయకుని ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం మట్టి వినాయక విగ్రహాలు తయారు చేయించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు పిఓపితో తయారైన విగ్రహాలను పూజించకుండా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తమ సంఘం ప్రతినిధులు ఎస్ గంగాధర్, గంగారెడ్డి, కళా శంకర్, మెర్సీ, నరసింహ రాజు తదితరులు పాల్గొననున్నారు.

## ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలి

### ఎస్ఐ ఉపేందర్ రావు

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** భవిష్యత్తు లక్ష్యాల సాధనకు అవరోధంగా నిలిచే ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని విద్యార్థుకలు నస్పూర్ ఎస్ఐ యు ఉపేందర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్కే 5 బంగ్లా ఏరియా సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుకలు ర్యాగింగ్ గురించి అవగాహన కల్పించారు. ర్యాగింగ్ అనేది చట్టబద్ధమైన నేరం, దీనికి పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు గౌరవించుకొని విద్యనభ్యసించి ఉనత్న శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే గంజాయి మహమ్మారిని మీ జీవితాల్లోకి రాకుండా చూడాలని కోరారు. గంజాయి సేవించి జీవితాలు పాడు చేసుకోవద్దని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడ్డా, గంజాయి సరఫరా చేయడం, సేవించడం వంటివి చేస్తే పోలీస్ 100 నెంబర్‌కు తెలియజేయాలని అన్నారు. అనంతరం గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి పోమని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజమాన్యం, టీచర్లు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సేవ చేసిన వారిని ప్రజలు మర్చిపోరు



**ప్రజాపక్షం/బైంసా :** సహాయం చేసిన చేతులను ప్రజలు ఎల్లవెళ్లాలా గుర్తించుకుంటారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ముధోల్ మండలంలోని సరస్వతి నగర్‌లో అన్నబహుసాహెె జయంతి వేడుకలో ఆయన పాల్గొని మాజీ దివంగత మంత్రి గడ్డెన్న సేవలను స్మరించుకున్నారు. సరస్వతి నగర్ ఏర్పాటు అవడానికి కారణం ఆయనేని గుర్తు చేశారు.ఆకలేస్తే అన్నం పెట్టే వారిని, దాహం వేస్తే దప్పిక తీర్చే వారిని ప్రజలు గుర్తించుకుంటారన్నారు. అలాగే 32 సంవత్సరాల పాటు నియోజకవర్గాన్ని పాలించి, ఆయన చేసిన కొన్ని మంచి పను లను ఎప్పటికీ మర్చిపోరన్నారు.ఆయన బాటలో సరస్వతి నగర్ అభివృద్ధికి పాటుపడతానన్నారు. 28 ప్యాకేజ్ పూర్తయితే తానుర్ ముధోల్ మండలాలకు సాగునీరు అందుతుందని,ఆ ప్యాకేజీ పూర్తయ్యేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు.ప్రజల తనకు ఐదు సంవత్సరాలు అవకాశం ఇచ్చారని వారిని సేవ చేయడమే తన సంకల్పం అన్నారు.

## నానో యూరియాతో అధిక ప్రయోజనాలు

### మండల వ్యవసాయాధికారి రామకృష్ణ



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్/దహెగాం :** నానో యూరియా వాడటం వల్ల అధిక ప్రయోజనాలు కలుగుతాయని, రైతులు నానో యూరియాపై అవగాహన పెంచుకుని నానో యూరియాను వాడాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. మంగళవరా దహెగాం మండలంలోని అగ్రికల్చర్ కార్యాలయం వద్ద రైతులకు నానో యూరియా వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అదే విధంగా కొన్ని రోజులుగా నానో యూరియా వాడుతున్న రైతులతో వారి అనుభవాలను రైతులకు తెలియజేయించారు. నానో యూరియా వాడటం వల్ల ఖర్చు తక్కువగా ఉంటుందని, నీరు, మరియు పర్యావరణ కాలుష్యం కాదని తెలిపారు. సాగు విషయంలో ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్న వ్యవసాయశాఖ వారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు వంశీ, ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫారం దొంగలను త్వరలోనే పట్టుకుందాం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ట్రాన్స్‌ఫారం దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ధర్పల్లి ఎస్సై కళ్యాణి తెలిపారు. మంగళవారం ఫిర్యాదుదారు ధర్పల్లి అసిస్టెంట్ ఇంజనీర్ కె.నాగేశ్వర్ పిఎస్‌కు వచ్చి సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు ధర్పల్లి గ్రామశివారులోని ఇంద్రగౌడ్ మామ్ముళ్ల ల్యాండ్‌మార్క్ ఏరియాలో గల మూడు ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులో కాపర్ కాయిల్స్‌లను దొంగలించినట్లు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై కళ్యాణి తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్లి ఈ కేసు పై దర్యాప్తు ప్రారంభించామని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు.



# నేరాల కట్టడికి పటిష్ట చర్యలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు నిర్మల్ పోలీసులు పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన నెలవారీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు,దొంగతనాలు,ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.నేరాల నియంత్రణపై కఠిన వైఖరి ట్రాఫిక్ నియంత్రణ రోడ్లపై పెరుగుతున్న రద్దీని తగ్గించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని,ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు. దొంగతనాలను నివారించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలని, పాత నేరస్తులపై నిఘా పెంచాలని సూచించారు. కొత్తగా వచ్చిన అంబిస్ టెక్నాలజీని ఉపయోగించి వేలిముద్రల ఆధారంగా కేసులను ఛేదించాలని తెలిపారు. మహిళలు,పిల్లల భద్రత మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టడానికి ప్రత్యేక పర్యవేక్షణ, కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని స్పష్టం చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

### ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన

ఆన్‌లైన్ బెట్టింగ్‌లు,బెట్టింగ్ యాప్‌లు,సైబర్ మోసాలు, డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజల్లో,విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని,ఏ పోలీసు అధికారి వీడియో కాల్స్ ద్వారా ఆరెస్ట్ చేయరని స్పష్టం చేశారు.సైబర్ స్లేవరీ వంటి మోసాలపై కూడా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైనట్లయితే, వెంటనే 1930 కు కాల్ చేసి లేదా పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రజలకు సూచించారు.వినాయక నవరాత్రులకు పటిష్ట భద్రత వినాయక నవరాత్రుల సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు లేకుండా,పండగ మొదలు నిమజ్జనం వరకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఏ.ఎస్పీలు అవినాష్ కుమార్,రాజేష్ మీన,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కమిషనరేట్ పరిధిలో 28 మంది బైండోవర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** పండగల వేళ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అండ్ కమిషనర్ ఆఫ్ పోలీసు, నిజామాబాద్ ముందు కమిషనరేట్ పరిదిలో 28 మందిని బైండోవర్ చేశారు. మంగళవారం నిజామాబాద్ డివిజన్, ఆర్మూర్ డివిజన్ పరిధిలోగల వివిధ పోలీసు స్టేషన్‌లలో గణేష్ విగ్రహాల నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి, రాబోయే దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అండ్ కమిషనర్ ఆఫ్ పోలీసు, నిజామాబాద్ పి. సాయిచైతన్య ఆదేశాల మేరకు, డిజె ఆపరేటర్లు, డిజె యజమానులు, ట్రబుల్ మాంగర్స్‌లు మొత్తం ఏడు పొలిటిషన్ పరిధిలో 28 మందిని బైండోవర్ చేశారు. వివిధ పోలీసుస్టేషన్లలో గతంలో నమోదైన కేసులలోని నిందితులను వచ్చే ఆరునెలల పాటు సత్ప్రవర్తన కొనసాగించడానికి, డిజె యజమానులకు రూ. 2 లక్షలు, ట్రబుల్ మాంగర్స్‌కు లక్ష, డిజె ఆపరేటర్లకు రూ. 50 వేలు స్వంత పూచికత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లు అయితే పూచికత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేయబడును. లేనియెడల జైలు శిక్ష విదించబడును అని తెలిపారు. ప్రతివాదుల వివరాలు... నిజామాబాద్ టౌన్ 6వ పోలీసు స్టేషన్ నలుగురు, నిజామాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ ఇద్దరు, ఆర్మూర్ పోలీసు స్టేషన్ ఐదుగురు, నందిపేట్ పోలీసు స్టేషన్ ఆరుగురు, నిజామాబాద్ టౌన్ 5వ పిఎస్ ఒకరు, కమ్మర్‌పల్లి పోలీసు స్టేషన్ ఒకరు, నిజామాబాద్ 4వ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని తొమ్మిది మంది, ఇలా 28 మందిని మంగళవారం పి. సాయి చైతన్య ఎదుట బైండోవర్ చేశారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు బోర్డ్ ఎక్కడ..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు బోర్డు లేక ప్రజలు బ్యాంకా నివాస గృహమా అని తెలియక తల్లడిల్లుతున్నారు.దిలావర్పూర్ గ్రామ మధ్యలో కొనసాగిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొన్ని నెలల కిందట మండల పరిషత్ కార్యాలయం పక్కన నూతన భవనంలోకి మార్చడం జరిగింది.బ్యాంక్ అధికారులు నివాస గృహాన్ని అద్దెకు తీసుకొని బ్యాంకు లావాదేవీలు నిర్వహించడం జరుగుతుంది.నిత్యం మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాల నుండి గ్రామాని ప్రజలు,రైతులు,డ్వాక్రా మహిళలు వివిధ బ్యాంకు పనుల రిత్య బ్యాంకుకు రావడం జరుగుతుంది.బ్యాంకుకు బోర్డు లేక ప్రజలు ఇతరులను అడిగి తెలుసుకోవడం జరుగుతుంది.బ్యాంక్ అధికారులు నేలలు గడిచిన బ్యాంకుకు బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది.అధికారులు స్పందించి ఇకనైనా బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# 28న ధర్నాచౌక్‌లో పీర్ల సంస్మరణ దినోత్సవం




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** 2000 సంవత్సరం లో విద్యుత్‌చార్జీల పెంపుదలకు నిరసనగా వామ పక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో అమరుల కోసం ఈనె ల 28న ధర్నా చౌక్‌లో నిర్వహించనున్నపీర్ల సంస్మరణ సభ ను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.ఓమయ్య అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.ఓమయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. ర మేష్‌బాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సు ధాకర్‌హాజరై మాట్లాడారు. విద్యుత్ చార్జీల పెంపుదల పట్ల ప్రభుత్వాలు అడుగు వేయడానికి 2000 సంవత్సరం నాటి పోరాటం బారిన పడవద్దు అన్న నిర్ణయం ప్రభుత్వాల్లో ఉం దని, విద్యుత్ ధరల పెంపుదలను నిరసిస్తూ అమరులైన అ మరవీరులు 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో ఈనెల 28న ధర్నాచౌక్‌లో పీర్ల సంస్మరణ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇట్టి సభను వామపక్ష పార్టీల శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నగర నాయకులు కటారి రాములు, సిపిఐ నాయకులు కండ్ల కోయ గంగాదర్, రంజిత్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన భార్య, ప్రియుడు అరెస్టు..




**ప్రజాపక్షం/సోన్ :** నిర్మల్ జిల్లా సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను దారుణంగా హత్య చేసిన భార్య,అమె ప్రియుడిని పోలీసులు అరెస్టు చేశారు.ఈ కేసు వివరాలను జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.గ్రామానికి చెందిన తిరునగరి నాగలక్ష్మి కి(45),హరిచరణ్‌తో 30 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.అయితే నాగలక్ష్మి అదే గ్రామానికి చెందిన అంకం మహేష్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది.ఈ విషయం హరిచరణ్‌కు తెలియడంతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో తమ బంధానికి అడ్డుగా ఉన్న హరిచరణ్‌ను అడ్డు తొలగించుకోవాలని నాగలక్ష్మి ,ప్రియుడు మహేష్‌తో కలిసి పథకం వేశారు. ఈ నెల 22న అర్ధరాత్ర 3.30 గంటల సమయంలో,నాగలక్ష్మి , మహేష్ కలిసి హరిచరణ్ గొంతుకు టవల్ చుట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అ తర్వాత,బంధువులకు ఫిట్స్ వచ్చాయని,బాత్రూమ్‌లో కాలు జారిపడి చనిపోయాడని నమ్మించే ప్రయత్నం చేశారు.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.విచారణలో భాగంగా మృతుడి భార్య,ప్రియుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించిన ఆర్ఎంపి వైద్యుడు రమేష్ పరారీ లో ఉన్నాడని పోలీసులు తెలిపారు.ఈ సమావేశంలో సీఐ గోవర్ధన్ రెడ్డి,ఎస్సై గోపి కూడా పాల్గొన్నారు.

## నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### నాటుసారా స్వాధీనం చేసుకున్న అబ్కారీ



**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** మండలంలోని కలిగోట్, చింతలూర్ గ్రామాల మధ్య సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ఓ వ్యక్తి 30 లీటర్ల నాటుసారాను తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు ఆర్మూర్ అబ్కారీ పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పక్కా సమాచారం మేరకు కలిగోట్ గ్రామశివారులో వాహనాలు తనిఖీ చేస్తుండటా టాటా ఇండికా కారులో నిషేధిత నాటుసారాను అక్రమంగా తరలిస్తుండగా అరెస్ట్ చేసి **30** లీటర్ల నాటుసారాను, కారును స్వాధీనం చేసుకున్నామని సిఐ అజయ్‌రావు తెలిపారు. కాగా నిందితున్ని విచారించగా కలిగోట్‌కు చెందిన గండికోట అశోక్ ధర్పల్లి మండలం దమ్మన్నపేట్ నుండి నాటుసారాను తీసుకవస్తున్నట్లు చెప్పాడన్నారు. ఈ మేరకు అక్రమంగా నిషేధిత నాటుసారాను తరలిస్తున్న అశోక్‌పై కేసు నమోదు చేసి 30 లీటర్ల సారాను తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఆపరేషన్‌లో ఎస్సై చంద్రమౌళి, సిబ్బంది ధర్మేందర్, వికాస్, సందీప్ ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని పలువురు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ మేరకు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ ఇమేజ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో పాటు ఏఆర్పీ క్యాంప్ హై స్కూల్ విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలుగకుండా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ కుమార్, మమత, సరిత, జమున తెలిపారు.



## పర్యావరణాన్ని పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని వాసవి క్లబ్ అధ్యక్షులు పాత శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రథమ పూజలు అందుకునే మహాగణపతిని మట్టితో తయారు చేసిన గణపతులను పూజించాలనే లక్ష్యంగా ఆసిఫాబాద్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వినాయక చవితిని పురస్కరించుకొని బుధవారం ఉదయం 8 గంటలకు వివేకానంద చౌక్‌లోని వ్యాపార సముదాయము వద్ద నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పట్టుబడిన పేకాటరాయుళ్లు

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** నస్పూర్ మున్సిపల్ పరిధిలో సుందరయ్య కాలనీ శివారు, నందనవనం పార్క్ వెనకాల గల చెట్ల పొదలలో నమ్మదగిన సమాచారంతో పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు తెలిపారు. సోమవారం వారి వద్ద నుండి 64 వేల రూపాయలు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు నస్పూర్ ప్రశాంత్‌నగర్‌కు చెందిన బొడ్డిల రాజు, ఆదర్శనగర్, సుందరయ్య కాలనీలకు చెందిన సురిమిల్ల రాజ్‌కుమార్, ఇరుగ దిండ్ల రవిలపై కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల రూరల్ సర్కిల్ సిఐ అశోక్ తెలిపారు.

## తెలంగాణ ఎండి ఫిజీషియన్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దామెర రాములు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాకు చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ దామెర రాములు తెలంగాణ రాష్ట్ర ఎండి ఫిజీషియన్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వైద్య రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి లభించడంతో జిల్లా వైద్యా వర్గాలలో హర్షం వ్యక్తమైంది.డాక్టర్ రాములు నిబద్ధత,నైపుణ్యం జిల్లా ప్రజలకు సుపరిచితం దశాబ్దాలుగా ఎందరికో వైద్యం అందించి, ప్రజల మన్ననలు పొందారు.ఆయన ఎన్నికతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్మల్ పేరు మరింత ప్రకాశిస్తుందని జిల్లా వైద్యులు, మెడికల్ స్టాఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా,జిల్లాకు చెందిన పలువురు వైద్యులు,మెడికల్ స్టాఫ్ డాక్టర్ దామెర రాములును అభినందిస్తూ,ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవిలో ఉంటూ వైద్య రంగానికి మరింత సేలు అందిస్తారని ఆకాంక్షించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం..

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం లో భాగంగా కళాశాలలో వివిధ రకాల కు చెందిన దాదాపు 100 మొక్కలను అధ్యాపకులు విద్యార్థులు కలిసి నాటడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణను ప్రతి విద్యార్థి బాధ్యతగా తీసుకోవాలని తెలియజేశారు. అలాగే ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ జాదవ్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్క విద్యార్థి విధిగా భావించాలని మొక్కలు ప్రాణాధారమని పేర్కొన్నారు.

## ఐఎన్‌టియుసిలో టిబిజికెఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడి చేరిక



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** టిబిజికెఎస్ యూనియన్ సెంట్రల్ కమిటి నాయకుడు లోకాటి వెంకటేష్ (ఎంఎస్/ఒఎం,ఆర్కె7) ఐఎన్‌టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యాక్షులు జెట్టి శంకర్‌రావు అధ్యక్షతన శ్రీరాంపూర్ ఐఎన్‌టియుసి కార్యాలయంలో యూనియన్‌లో చేరారు. సోమవారం సెక్రటరి జనరల్, వేజ్‌బోర్డు శాశ్వత సభ్యులు బి జనక్ ప్రసాద్ వీరికి కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత రక్షణలో మూల స్తంభాలు మైనింగ్ ఉద్యోగులేనని అన్నారు. యాజమాన్యం అధిక పని భారంతో ఉద్యోగులను వేధించడాన్ని ఖండిస్తున్నామన్నారు. మైనింగ్ ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో తగిన న్యాయం జరగడం లేదని విమర్శించారు. గుర్తింపు సంఘం, యాజమాన్యాల వైవిధ్య ధోరణులతో సీనియర్ మైనింగ్ ఉద్యోగులకు పదోన్నతులలో అన్యాయం జరుగుతుందని తెలిపారు. త్వరలోయాజమాన్యంతో సమావేశమై మైనింగ్ ఉద్యోగులకు న్యాయమైన ప్రమోషన్ పాలసీ సాధించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్‌లో చేరిన లోకాటి వెంకటేష్ మాట్లాడుతూ జనక్ ప్రసాద్ పై పూర్తి నమ్మకం ఉందని, వారు హక్కుల సాదన కోసం యాజమాన్యం, ప్రభుత్వ మంత్రులతో అనేక సార్లు వినతిపత్రాలు సమర్పిస్తూ, వివరణాత్మకంగా చర్చలు జరుగుతుందని నమ్ముతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగే స్వామి, తిరుపతి రాజు, జీవన్ జోయల్, బ్రాంచ్ నాయకులు చంద్రమోహన్, రౌత్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులు అభ్యాసన ఫలితాలు సాధించాలి




**ప్రజాపక్షం/నిర్మల్ :** వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (జేడీ) సత్యనారాయణ రెడ్డి,జిల్లా విద్యాధికారి రామారావుతో కలిసి ఈరోజు జిల్లాలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను,పాఠశాలల్లో జరుగుతున్న తొలి మెట్టు కార్యక్రమాలను పరిశీలించారు.ముందుగా సోన్ మండలంలోని సోన్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జేడీ,విద్యార్థులతో నేరుగా మాట్లాడి అభ్యసన ఫలితాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు.వారి విద్యా ప్రగతిని తెలుసుకుని,సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమావేశమై,పాఠశాలలో జరుగుతున్న బోధనా కార్యక్రమాలు మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యార్థుల యూ డైస్ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎఫ్.ఆర్.ఎస్ హాజరు, ఎఫ్.ఎ. పరీక్షల ఫలితాలు,పాఠ్యపుస్తకాలు,వర్క్ బుక్స్, నోట్ బుక్స్,యూనిఫాంల వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.త్వరాత సోన్ భవిత కేంద్రాన్ని సందర్శించిన జేడీ,ఐ.ఆర్.పి సంధ్యారాణిని కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న సేవలు,థెరపీ ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సహాయ కార్యదర్శి భానుమూర్తి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ..




**ప్రజాపక్షం/నిర్మల్ :** మహిళలు విభిన్న రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అ భిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇప్పటివరకు ప్రాంగణంలో సర్పంచ్‌లు పోలీస్,కానిస్టేబుల్ అభ్యర్థులు,మహిళా సంఘాలు,కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని,అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్,కుట్టు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయ ని మహిళా పాంగణం జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్,అల్లికలు,టైలరింగ్,బ్యూటీ పార్లర్,పేపర్ బ్యాగ్ తయారీ,ఎంబ్రాయిడరీ,పెయింటింగ్‌వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు.మండలాలవారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి,అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అ హ్మద్,వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి ,మోహన్‌సింగ్,నరసింహారెడ్డి,శంకర్,సిడిపిఓ సరిత,మహిళా ప్రాంగాణం అధికారులు,సిబ్బంది,తదితరలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి..

భారతీయ కిసాన్ సంఘ్ రైతుల డిమాండ్ ..



**ప్రజాపక్షం/ముధోల్ :** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ముధోల్ మండల భారతీయ కిసాన్ సంఘ్ రైతుల స్థానిక తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందజేశారు.రైతుల ప్రధాన సమస్యైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ దళారులకు ఆశ్రయించాల్సి వస్తోందని పంట కోతకు మొదటి వారం నుండే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కోనుగోలు కేంద్రాలలో తూకం లో జరుగుతున్న అక్రమాలను కట్టడి చేయాలనీ ఎకరానికి పది క్వింటాల చొప్పున సోయా కొనుగోలు చేయాలన్నారు.అదేవిధంగా పంట కోతలకు యంత్రాలు వెళ్ళడానికి వ్యవసాయ దార్లు సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రతి మార్గంలో వ్యవసాయ దారులు నిర్మించాలని కోరారు.ప్రభుత్వ గోదాములు ప్రైవేట్ వ్యక్తుల పరం కాకుండా రైతులకు ఉపయోగపడేలా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మండల అధ్యక్షుడు జంబుల సాయిప్రసాద్,ఉపాధ్యక్షుడు దిగంబర్ పటేల్,కార్యదర్శి శ్రీధర్ రెడ్డి,సభ్యులు ప్రేమ్ దాస్,అనమొల్ల పోతన్న,సట్లోల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి




**ప్రజాపక్షం/చింతలమానేపల్లి:** వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ ఇస్లావత్ నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివిధ గ్రామాల వినాయక ఉత్సవ కమిటి సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి సభ్యులకు పలు సూచనలు చేశారు. వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవడంతో పాటు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ప్రతీ వినాయక మండలి ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్తగా వ్యవహించాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని చెప్పారు. డీజేలు పెడితే డీజే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని, వాహనాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మడావి దౌలత్, ఎంపిడిఒ సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో చవితి వేడుకలు



**ప్రజాపక్షం/మంచిర్యాల రూరల్:**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగకు ముందే నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని, స్వాతంత్ర్యోద్యమంలో ఐక్యతను చాటిచెప్పినవిగా వీటిని పేర్కొనవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ రవి, ఏజీఎం అరవిందరెడ్డి, కో ఆర్డినేటర్ నాగరాజు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ రవి, ఇన్‌చార్జులు, ఏవో వి లాస్, జోనల్ పిఇటి రాజేందర్ , సహా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జెడ్‌పి పాఠశాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు విజ్ఞప్తి

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్ఓ వాటర్ ప్యూరిఫయర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ (ఎల్‌బి) జిల్లా విద్యాధికారి దీపక్ తివారికి మాజీ వార్డు సభ్యుడు ఇఫ్పాత్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా స్వచ్ఛమైన నీటి సదుపాయం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల కమిటికి అప్పటి ప్రత్యేక అధికారి పశువుల డాక్టర్ భవిత డిప్టేషన్‌పై వెళ్లడంతో ఎవ్వరిని నియమించకపోవడంపై జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికి ఆయన తెలియజేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి సంబంధిత అధికారిని నియమించాలని ఎంపిడిఒ సత్యనారాయణకు తెలిపారు.

